మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 13
పేజీలు : 2

మంగళవారం 29 జులై, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## జడ్జిల సంఘం అధ్యక్షుడిగా రాజగోపాల్

- ప్రధాన కార్యదర్శిగా మురళీ మోహన్

**టి మీడియా,జులై 28,హైదరాబాద్:**



తెలంగాణ జడ్జీల సంఘం ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికలను ఈనెల 19న నిర్వహించగా ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి.రాజగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కె.మురళీ మోహన్ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ఎస్.శశిధర్ రెడ్డి ప్రకటించారు.మహిళా ప్రతినిధిగా జె.మైత్రేయి, ఉపా?ధ్యక్షులుగా డి.దుర్గా ప్రసాద్, జి.వేణు, పి.లక్ష్మిశారద, సంయుక్త కార్యదర్శులుగా సిహెచ్.సంపత్, పి.శ్రీదేవి, ఎం.రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎండి.గౌస్ బాషా, కిరణ్ కసమాల, శ్యాంప్రసాద్, బి.కల్పన, వి.శివనాయక్, జి.హిమబిందు, ముహమ్మద్ అసదుల్లా షరీఫ్, కె.గోపీకృష్ణ, జె.ఉపేందర్ రావు, ఎన్.అరుణ్ కుమార్, కె.పూజ, ఖుషఙ్బ ఉపాధ్యాయ్ ఎన్నికయ్యారు. కొత్త కార్యవర్గం రెండేళ్లపాటు ఉంటుంది.

# బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చ



- సుమారు 5 గంటలపాటు జరిగిన కేబినెట్ భేటీ
- రిజర్వేషన్లు కోరేవారు మాతో ఢిల్లీకి రావాలి

**టి మీడియా,జూలై 28,హైద్రాబాద్ బ్యూరో:**

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సుమారు 5 గంటల పాటు జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చించారు. గవర్నర్ వద్దకు పంపిన ఆర్డినెన్స్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. దీంతో పాటు ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన స్థానికత అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు.స్థానికత అంశంపై స్పష్టత కోసం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సమావేశం మధ్యలోనే ఏజీ సుదర్శన్‌రెడ్డిని కలిసేందుకు వెళ్లారు.

**సుప్రీంకోర్టులో వాదనలు :** స్థానికులకే మెడికల్ సీట్లు దక్కేలా ప్రభుత్వం గతేడాది జీవో 33ను తీసుకొచ్చింది. అయితే స్థానిక కోటా సీట్లు తమకూ ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. వచ్చేనెల 5న సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు మంత్రి, ఏజీని కలిసి, స్థానిక విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. అవసరమైతే సీనియర్ న్యాయవాదుల సహకారం తీసుకోవాలని మంత్రి కోరారు.




### రిజర్వేషన్లు కోరేవారు మాతో ఢిల్లీకి రావాలి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు భాజపా నేతలు తెలంగాణ శాసనసభలో ఆమోదం తెలిపి ఢిల్లీలో అడ్డుకుంటున్నారని మంత్రి పొన్న ప్రభాకర్ విలేకరుల సమావేశంలో విమర్శించారు. మంత్రివర్గ భేటీ అనంతరం ఆయన పలు విషయాలపై సచివాలయంలో మాట్లాడారు. వచ్చే నెల ఆగస్టు 5,6,7 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్ కోరామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారంతా తమతో కలిసి ఢిల్లీకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్ పెంపు కోసం రూపొందించిన రెండు బిల్లులను అసెంబ్లీ ఆమోదించిందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ రెండు బిల్లులను మార్చి 22వ తేదీన రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపించామని తెలిపారు. ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు గవర్నర్ పంపారన్నారు. ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. 50 శాతం రిజర్వేషన్ ఎత్తేసేలా పంచా యతీ రాజ్చట్టానికి సవరసవరణ కోరుతూ ఆర్డినెన్సును జూలై10వ తేదీన గవర్నర్‌కు పంపించామన్నారు. బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లుకు కేంద్రం ఆమోదించేలా ప్రయత్నం చేయాలంటూ తెలంగాణలోని బీజేపీ ఎంపీలకు ఆయన సూచించారు. కడుపులో కత్తులు పెట్టుకుని కొందరు బీసీ బిల్లును అడ్డు కుంటున్నారంటూ బీజేపీ నేతలపై ఆయన పరోక్ష విమర్శలు గుప్పించారు. అలాగే ఈ బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఈ కేబినెట్‌లో నిర్ణయించామని చెప్పారు. అందుకోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి వెళతామన్నారు. ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలుపాలని కోరుతున్నామని పేర్కొన్నారు.


### 50 శాతం కోటా ఎప్పుడో దాటిపోయింది

గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవని, గత బీఆర్?ఎస్? ప్రభుత్వం వాటిని తగ్గించిందని మంత్రి పొన్నం మండిపడ్డారు. రిజర్వేషన్ల పెంపు బిల్లును తాము మార్చి 30వ తేదీన రాష్ట్రపతికి పంపించామని తెలిపారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం కోటా ఎప్పుడో దాటిపోయిందని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని 50 శాతం కోటా బీసీల విషయంలో మాత్రమే ఎందుకు అడ్డువస్తుందని? పొన్నం ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నామని అన్నారు. సామదానభేదదండోపాయాలు అన్నట్లుగా అన్ని రకాలుగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. కేంద్రమంత్రులకు అగ్ర నేతలకు దీనిపై వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశాం

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**టి మీడియా,జులై 28,న్యూఢిల్లీ:**



భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు.పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్యం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు.

### పాక్ ఓటమిని అంగీకరించింది

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

### ఎలాంటి ఒత్తిడి లేదు

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు.

### విమానాల కూల్చివేతపై..

ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

## రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చాబు

- సింగపూర్‌లో రెండో రోజు చంద్రబాబు, లోకేశ్ పర్యటన
- బిడదారి ఎస్టేట్‌కు వెళ్లిన సీఎం చంద్రబాబు

**టి మీడియా, జూలై 28,సింగపూర్ :**



సింగపూర్ పర్యటన రెండో రోజులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్? విడి విడిగా సుడిగాలి పర్యటనలు చేపట్టారు. ఈ క్రమంలో ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి టాన్ సీ లెంగ్?తో సమావేశమయ్యారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై ప్రధానంగా చర్చించారు.ఈ క్రమంలోనే నవంబర్?లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని మంత్రి టాన్ సీ లెంగ్?ను చంద్రబాబు కోరారు. రికార్డులు సరిచేసేందుకే ఇక్కడికి వచ్చానని ఆయనకు తెలిపారు. ఈ దేశంపై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్?లో సింగపూర్ టౌన్?షిప్ నిర్మించామని గుర్తు చేశారు. సింగపూర్?ను చూసే హైదరాబాద్?లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో భాగస్వామ్యం అవసరమని కోరారు.నాలెడ్జ్? ఎకానమీలో ఏపీకి చెందిన నిపుణులు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పని చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్?మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు. డేటా సెంటర్ల ఏర్పాటులోనూ సంబంధించిన అంశంలోనూ భాగస్వామ్యం అవసరమని విజ్ఞప్తి చేశారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని చెప్పారు.ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతుందని చంద్రబాబు తెలిపారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సహకరించాలన్నారు. దీనిపై స్పందించిన మంత్రి టాన్? సీ లెంగ్ గ్రీన్ ఎనర్జీ, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. గృహ నిర్మాణ రంగంలోనూ ఆంధ్రప్రదేశ్?తో కలిసి పని చేసేందుకు సిద్ధమని వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు లోకేశ్?, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీ డెవలప్‌మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్‌ప్రైజెస్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఏపీలోనూ, అమరావతిలో చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్?మెంట్? బోర్డును చంద్రబాబు కోరారు. రాజధాని అనేది కొత్త ఆలోచనలతో, అధునిక వసతులతో నిర్మాణమవుతున్న నూతన నగరంగా అభివర్ణించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ – ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వాల మధ్య కొన్ని సమస్యలు వచ్చాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎస్టేట్‌ను పరిశీలించిన చంద్రబాబు

ఈ క్రమంలోనే 250 ఎకరాల్లో 10,000ల కటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్?లో చంద్రబాబు కాలి నడకన పర్యటించి అందులో హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను నిశితంగా పరిశీలించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు ధరలో నాణ్యమైన నివాస గృహాల నిర్మాణంపై చర్చించారు. ఇందులో శ్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్?గా సింగపూర్ అర్బన్ రీడెవలప్?మెంట్? అథారిటీ తీర్చిదిద్దింది. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా నిర్మాణాలు చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు ముఖ్యమంత్రి బృందానికి వివరించారు.రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో చంద్రబాబు పంచుకున్నారు. .ఏపీలో పెద్దఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని లోకేశ్ సైమన్? టాన్?ని కోరారు. అదేవిధంగా అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్?వోల్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ సెంటర్?ను ఏర్పాటు చేయాలన్నారు. ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్?మెంట్ ట్రైనింగ్?కు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై సైమన్? టాన్ సానుకూలంగా స్పందించారు.

### ఆనంద్ స్టాన్లీతో లోకేశ్ సమావేశం

దక్షిణాసియాలో ఎయిర్‌బస్‌కు డెడికేటెడ్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ హబ్‌గా ఏపీ మారే అవకాశముందని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఎయిర్?స్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో ఆయన సమావేశమయ్యారు. విమానయాన భాగస్వాములకు సమర్థవంతమైన సర్వీసింగ్ సేవల కోసం ఆంధ్రప్రదేశ్?తో కలిసి పని చేయాల్సిందిగా కోరారు. సమగ్ర ఎంఆర్ఓ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కోసం సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లోకేశ్ వివరించారు. పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలన్నారు. అనంతరం వాలంటీర్లను అభినందించిన లోకేశ్ వారితో ఫొటోలు దిగారు.

## 7,192 మందికి వడదెబ్బ..

### తెలంగాణలో 348 కేసులు

**టి మీడియా,జులై 28,న్యూఢిల్లీ:**



దేశవ్యాప్తంగా ఈ ఏడాది 7,192 మంది వడదెబ్బకు గురవ్వగా.. 14 మంది మృత్యువాత పడ్డారు. రాష్ట్రాల వారీగా తెలంగాణలో 348 కేసులు నమోదవ్వగా.. ఆంధ్రప్రదేశ్‌లో 4,055, రాజస్థాన్‌లో 373, ఒడిశాలో 350, మధ్యప్రదేశ్‌లో 297 వడదెబ్బ కేసులు రికార్డయ్యాయి. సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు ఇచ్చిన సమాధానంలో ఎన్‌సీడీసీ (వ్యాధుల నియంత్రణ జాతీయ కేంద్రం) మార్చి 1వ తేదీ నుంచి జూన్ 24వ తేదీ వరకు నమోదైన వివరాలను వెల్లడించింది.ఇంకా అనేక రాష్ట్రాల్లోనూ వందకుపైగా వడదెబ్బ కేసులు నమోదైనప్పటికీ ఆ రాష్ట్రాల్లో మరణాలు రికార్డవ్వలేదు. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లలో ముగ్గురేసి చొప్పున వడదెబ్బకు ప్రాణాలు కోల్పోగా.. తెలంగాణ, ఒడిశా, ఝార?ండ్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. వాస్తవంగా వడదెబ్బ బాధితుల సంఖ్య ఇంతకంటే చాలా ఎక్కువే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆస్పత్రుల్లో నమోదైన కేసుల సమాచారాన్ని మాత్రమే ఎన్‌సీడీసీ వెల్లడించిందంటున్నారు.

## జలాశయాలకు పెరుగుతున్న వరద

- సముద్రంలోకి లక్షల క్యూసెక్కులు
- పెరుగుతోన్న గోదావరి వరద ప్రవాహం

**టి మీడియా, జూలై 28,అమరావతీ బ్యూరో :**



శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో మరో గేటును ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం మూడు గేట్ల ద్వారా నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంలో 1,69,044 క్యూసెక్కులు చేరుతోంది.

శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,67,195 క్యూసెక్కులు. మూడు స్పిల్ వే గేట్ల ద్వారా 80,764 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,096 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. ప్రాజెక్టు


మిగతా 2లో...

## రూ.800 రూ.1500 ఇచ్చి

### కూలీలు, యాచకుల వీర్యం, అండాల సేకరణ

- ఇండియన్ స్పెర్మ్ టెక్ క్లినిక్ బాగోతం

**టి మీడియా, జూలై 28,హైదరాబాద్ బ్యూరో :**



ఇప్పటికే రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్? సృష్టి ఆసుపత్రి ఘటనలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇండియన్? స్పెర్మ్? టెక్? క్లినిక్? పేరు కూడా వెలుగులోకి వచ్చింది. ఈ క్లినిక్?పై ఉత్తర మండల టాస్క్?ఫోర్స్? పోలీసులు ఆదివారం రాత్రి దాడులు చేసి కీలక విషయాలు తెలుసుకున్నారు. అలాగే కీలకమైన డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. రోజువారీ కూలీలు, యువకులు, ఇంటికి దూరమైన వారు, యాచకులకు కమీషన్? ఆశ చూపి గుట్టుగా వీర్యకణాలను ఈ కేంద్రం సేకరిస్తుందని తెలుసుకొని అవాక్కయ్యారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సికింద్రాబాద్ గోపాలపురం పోలీస్?స్టేషన్? పరిధిలో నాలుగేళ్ల క్రితం ఎలాంటి అనుమతులు లేకుండా ఇండియన్? స్పెర్మ్? టెక్? క్లినిక్? ప్రారంభం అయింది. ఇలా అప్పటినుంచి వీర్యదానం చేయాలని ప్రచారం చేస్తూ వందల మంది నుంచి వీర్యకణాలు సేకరిస్తున్నారు. ఈ చీకటి వ్యవహారంపై సమాచారం అందుకున్న టాస్క్?ఫోర్స్? ఇన్?స్పెక్టర్? రాఘవేందర్? తన బృందంతో శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. 20 మంది నుంచి సేకరించిన వీర్యం నమూనాలు, రికార్డులను వారు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ పనిచేసే సిబ్బందిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. దీంతో ఇంకా మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి.అక్రమంగా సేకరించిన అండాలు, వీర్యకణాలను దేశంలోని వివిధ నగరాలకు చెందిన ఫెర్టిలిటీ కేంద్రాలకు వారు చేరవేస్తున్నట్లు తేలింది. అండం ఇచ్చిన మహిళకు రూ.20 వేల నుంచి రూ.25 వేలు, వీర్యదానం చేసిన వ్యక్తికి రూ.800-రూ.1500 కమీషన్?ను ఇస్తున్నట్లు గుర్తించారు. పురుషులకు పోర్న్? వీడియోలు చూపి వీర్యం సేకరిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసింది. ఈ మేరకు గోపాలపురం పోలీసులు కేంద్రాన్ని సీజ్? చేసి ఏడుగురిపై కేసు నమోదు చేశారు.సికింద్రాబాద్?లో ఉన్న ఇండియన్? స్పెర్మ్? టెక్?కు వీర్యం, అండాల సేకరణకు ఎటువంటి అనుమతులు లేవని డీఎంహెచ్?వో డా. వెంకటి చెప్పారు. క్లినిక్? యాజమాన్యం తమకు అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతున్నారన్నారు. ఇక్కడ సేకరించిన వాటిని గుజరాత్?లోని అహ్మదాబాద్?లో ఉన్న తమ ప్రధాన కేంద్రానికి పంపుతున్నామని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో బృందాలను అహ్మదాబాద్? పంపి లోతైన దర్యాప్తు చేసేందుకు పోలీసులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## అందుబాటులోకి వాట్సాప్ గ్రీవెన్స్

**టి మీడియా,జులై 28,హైదరాబాద్:**




తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వాట్సాప్ గ్రీవెన్స్‌ను సోమవారం జులై 28నుంచి హైదరాబాద్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్ హరిచందన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజావాణికి రాలేని వారు ఈ 7416687878 నెంబర్‌కి వాట్సాప్‌లో ఫిర్యాదులు చేయొచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రతీ వాట్సాప్ కంప్లెయింట్‌ను పరిశీలించి యూనిక్ ఐడీ ఇచ్చి, వాట్సాప్‌లో అక్నాలెడ్జ్‌మెంట్ పంపుతామని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫిర్యాదులని కేటాయిస్తామని కలెక్టర్ చెప్పుకొచ్చారు. ప్రజావాణికి రాలేని ఉద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులకు వాట్సాప్ గ్రీవెన్స్ ఫెసిలిటీ ఉపయోగంగా ఉంటుందని వివరించారు. సిటిజన్ ఫ్రెండ్లీ గవర్నెన్స్‌లో భాగంగా ఈ సర్వీస్ అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ హరిచందన పేర్కొన్నారు.

## రెవెన్యూ అధికారుల కోసం పడిగాపులు

- **బి. మహేందర్ నాయుడు**

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా మదనపురం మండల తాసిల్దార్ సమయ పాలన పాటించకపోవడం వల్ల వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ జీతాలు వేలల్లో తీసుకుంటూ సమయానికి విధుల్లోకి రాకపోవడం. ఇష్టారీతిగా వ్యవహరించడం తో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుకున్నారు.లీడర్లు వస్త నిమిషాల్లో పని చేయడం.సామాన్య ప్రజలు వస్తే పనిచేయక పోవడం, డబ్బులు ఇస్తేనే పని చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల ప్రజలు ఇప్పటికైనా మదనాపూర్ ఎమ్మార్వో కిందిస్థాయి అధికారులపై దృష్టి సారించాలని లేని పక్షాన ప్రజల తరుపున రైతుల తరపున బిసి పొలిటికల్ జేఏసీ ఉద్యమిస్తుంది.ప్రజలకు ఇబ్బందిపెట్టని అధికారులకు తోడుంటాం అవినీతి చేసిన అధికారులను చర్యలు తీసుకునే వరకు పోరాడతాం అని బీసీ పొలిటికల్ జేఏసీ మదనపూర్ మండల అధ్యక్షులు బి. మహేందర్ నాయుడు తెలిపారు. అనంతరం తాసిల్దార్ కు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

- **ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**

**టి మీడియా , జులై 28,పెబ్బేరు:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదింటి కల సహకారం చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో నేడు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ల 5వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిళ్ల 5వ వార్డు ఇన్చార్జి డైరెక్టర్ రాములు,యుగంధర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, రాజా గౌడ్, డి మన్యం, గోవిందమ్మ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి, ముగ్గు పోసి ఇంటి పని ప్రారంభించారు . ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ ఇన్చార్జి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జులై 28,పెబ్బేరు:**



పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామానికి చెందిన ఆవుల నరేష్ %ం/శీ% ఆవుల నాగ శేషయ్య గారికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు సోమవారం 1,50,000 విలువగల నీ అందజేశారు.మెరుగైన వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక స్తోమత లేదని తమకు ప్రభుత్వపరమైన మంజూరు చేయించాలని బాధితులు గౌరవ ఎమ్మెల్యే ని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరపున రూ.1,50,000 మంజూరు చేయించారు. సోమవారం హైదరాబాదులోని మాదాపూర్ లో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మాస్ లైన్‌లో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి

- **సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య**

**టీ మీడియా, జులై 27, అశ్వారావుపేట:**



పల్లెల్లో పట్టణాల్లో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీయడంతో పాటు వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడానికి మాస్ లైన్ దోహదపడుతుందని కావున పార్టీ ప్రతీ సభ్యుడు, మండల కమిటీ సభ్యుడు పాల్గొనాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం స్థానికి ప్రజాసంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నేడు పారిశుధ్యం లేమితో మలేరియా,డెంగ్యూ బారిన పడి ప్రజలు అల్లాడుతున్నారు అని,ప్రభుత్వ అమలు చేసే పథకాల లోనూ పక్షపాతం కనిపిస్తుందని తెలిపారు.క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులు,కార్యకర్తలు గ్రామాల్లో తిరిగితే సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు.జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి మాట్లాడుతూ స్థానిక కార్యకర్తలు ఒకరికొకరు సమన్వయం తో మాస్ లైన్ విజయవంతం చేసి,నిర్దేశించిన కార్యాచరణను అమలు చేయాలని మండల కమిటీ సభ్యులను కోరారు. అర్హత ఉండీ రేషన్ కార్డులను రానివారు,గృహాలు మంజూరి కాని వారిని సమీకరించి వారికి మేలు చేసే విదంగా పార్టీ నియమావళిని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోడెం ప్రసాద్,మండల కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు మడకం గోవిందు,మండల కమిటీ సభ్యులు తిరుపతమ్మ,మురళీ,నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## కోచింగ్ సెంటర్‌కు షోకజ్ నోటీసులు జారీ

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి శ్రీ జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోచింగ్ సెంటర్ ముందు ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బయటాయించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆది పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల చదువులతో కోచింగ్ సెంటర్లు బిజినెస్ చేస్తున్నాయని అన్ని తెలిసినా కోచింగ్ సెంటర్ల పై పర్యవేక్షణ లేకుండా విద్యాధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు తక్షణమే కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా మండల విద్యాధికారి మద్దిలేటి గారు కోచింగ్ సెంటర్ ను సందర్శించి రికార్డులను, కోచింగ్ సెంటర్ అనుమతులపై ఆరా తీయడం జరిగింది. అనంతరం జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి షోకాస్ నోటీసులను జారీ చేయడం జరిగింది.ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, మహేష్,ప్రవీణ్, పిడిఎస్యు నాయకులు అనిల్ , స్వామి ,రాఘవేంద్ర ,యశ్వంత్ బంజారా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శివ ,చరణ్ ,రాము,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్య దేశ్‌ముఖ్‌కి సీఎం రేవంత్ అభినందనలు

**టి మీడియా,జులై 28,హైద్రాబాద్ బ్యూరో:**



అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్ ప్రపంచ కప్ ఫైనల్స్‌లో విజయం సాధించి గ్రాండ్‌మాస్టర్‌గా అరుదైన రికార్డును కైవసం చేసుకున్న దివ్య దేశ్‌ముఖ్ కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఫిడే ప్రపంచ కప్ ఫైనల్‌లో దేశానికే చెందిన గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి గారితో తలపడి టైటిల్ సాధించగా, వీరద్దరూ ఫైనల్స్‌కు చేరడం దేశానికి గర్వకారణమని అన్నారు. అంతరాజాతీయ చెస్ ఫెడరేషన్‌లో సెమీఫైనల్‌లో ప్రపంచ దిగ్గజాలతో తలపడి ఫైనల్‌కు చేరిన వీరిద్దరూ దేశ ప్రతిష్టను మరింత పెంచారని కొనియాడారు. అవకాశాలు లభిస్తే మహిళలు ఏదైనా సాధిస్తారనడానికి వీరిద్దరూ ఉదాహరణ అని అన్నారు. ఫిడే మహిళా చెస్ ప్రపంచ కప్‌లో ఇప్పటివరకు భారత క్రీడాకారిణి సెమీస్‌కు చేరిన చరిత్ర లేకపోగా ఏకంగా ఇద్దరు క్రీడాకాణిలు ఫైనల్స్‌కు చేరడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో వీరిద్దరూ మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు.

# అధికారంలో ఉన్న పార్టీ నే..

## కొంచెం కొంచెంగా భూములను కబళిస్తూ..

**టి మీడియా,జులై 28,హైదరాబాద్:**

అవన్నీ ఒకప్పుడు ప్రముఖ సంస్థలకు కేటాయించిన భూములు. వాటిలో చాలా భాగం దశాబ్దాలుగా ఖాళీగా ఉంటున్నాయి. వాటిపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులుగా చలామణి అవుతూ, కొంచెం కొంచెంగా ఆ భూములను కబళిస్తున్నారు. ప్లాట్లు చేసి విక్రయించి జేబులు నింపుకుంటున్నారు.



**జీడిమెట్ల పారిశ్రామిక వాడ**

గాజులరామారం సర్వేనంబరు 79లో 250 ఎకరాలు జీడిమెట్ల పారిశ్రామిక వాడకు, 23.24 ఎకరాలు రాజీవ్? గృహకల్పకు, 29.16 ఎకరాలు రాజీవ్ స్వగృహకు, 10 ఎకరాలు గనుల శాఖకు ప్రభుత్వం కేటాయించింది. కొన్నాళ్లకు వాటిలో ఆలయాలు, రాజీవ్‌గాంధీనగర్, సంజయ్‌గాంధీనగర్ వెలిశాయి. ఇంకా ఖాళీగా ఉన్న 5 ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. ఇక్కడ 60 చదరపు గజాల చొప్పున ప్లాట్లు చేసి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు విక్రయించారు.

**హెచ్ఎంటీ సంస్థకు**

1965లో హెచ్ఎంటీ కంపెనీకి 888.02 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. కంపెనీ భవనాలు, క్వార్టర్స్ నిర్మాణానికి పోను ఆగ్రోస్ సంస్థకు 10 ఎకరాలు, ఆంధ్రాబ్యాంకుకు 0.20 ఎకరాలు, ఈఎస్ఐ ఆసుపత్రికి 3 ఎకరాలు, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి 5 ఎకరాలు, పోలీస్‌స్టేషన్‌కు, సిబ్బందికి 10 ఎకరాలు కేటాయించారు. ఆయా కేటాయింపులు పోను ఖాళీగా పడిఉన్న దాదాపు 20 ఎకరాల భూమి అన్యాక్రంతం అయ్యింది.

**దిల్ భూములు**

గాజులరామారం 49/6 నుంచి 49/9 సర్వే నంబర్లలోని 16.20 ఎకరాల భూమిని 2007లో అప్పటి ప్రభుత్వం రూ.6 కోట్లకు ఎకరం చొప్పున దిల్ (డెక్కన్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హెూల్డింగ్స్ లిమిటెడ్) సంస్థకు కేటాయించింది. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ. 810 కోట్లు ఉంటుంది. కొవిడ్ కాలంలో ఈ భూముల కబ్జా మొదలైంది. 60 చదరపు గజాల చొప్పున విభజించి ఒక్కో ప్లాటును రూ.20-30 లక్షలకు సొమ్ము చేసుకున్నారు.ఏపీఎస్ఎఫ్‌సీ స్థలాలు : 2007 ఆగస్టు 16న అప్పటి ప్రభుత్వం గాజులరామారం 307/1 సర్వేనంబరులోని 238.28 ఎకరాలు, 308 సర్వే నంబరులో 33.11 ఎకరాల భూమిని ఎకరానికి రూ.40 లక్షల చొప్పున 99 ఏళ్ల లీజు ప్రాతిపాదికన ఏపీఎస్ఎఫ్‌సీ సంస్థకు కేటాయించింది. రాష్ట్రం ఆవిర్భవిచే నాటికే 20 ఎకరాలమేర భూమి అన్యాక్రాంతం అయింది. రాష్ట్ర ప్రభుత్వ 2015లో ఈ భూములను వెనక్కు తీసకుంటున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ 30 ఎకరాలను అక్రమార్కులు స్వాహా చేశారు.

**లేఖలు రాసినా**

అక్రమ నిర్మాణాలకు మౌలిక వసతులు కల్పించొద్దని గతంలో రెవెన్యూ అధికారులు వివిధ విభాగాల అధికారులకు లేఖలు రాశారు. కానీ ట్రాన్స్‌కో విద్యుత్ స్తంభాలు పాతించి కనెక్షన్లు ఇస్తుండగా, జీహెచ్ఎంసీ రహదారులు, మురుగు కాల్వలు నిర్మిస్తోంది. జలమండలి నీటి కనెక్షన్లు ఇస్తోంది.

## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

- **ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో:**



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేయాలి.అందరు ప్రత్యేక అధికారులు జిల్లాలో తమకు కేటాయించిన మండల పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేసి అక్కడ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో పరిశుభ్రత ఉండేలా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి ట్యాంకుల శుభ్రతకు సంబంధించి ట్యాంకుల వద్ద రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. ఇక అన్ని మండల తహసిల్దార్లు భూభారతి రెవెన్యూ సదస్సుల అప్లికేషన్లను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కళాభవనంను కాపాడాలి

- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి**

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**

హైదరాబాద్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సోమవారం కలిసిన తెలంగాణ ప్రజా సంఘాల నాయకులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అంబేద్కర్ కళాభవనం అన్యక్రాంతమైతున్న సందర్భంగా మైనార్టీ భవన నిర్మాణానికి అనుమతి వద్దని అక్కడ ఎలాంటి నిర్మాణం ముస్లింలు చేయరాదని ఆ స్థలం సబ్బండ ఎస్సీ 59 కులాల అణగారిన ప్రజలకు ఉండాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ని కోరడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కి తమరు ద్వారా లెటర్ పంపాలని కోరినారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ వెంకటయ్య సమక్షంలో కౌలు కళాకారులకు ఘనమైన సన్మానం జరిగింది. ప్రముఖ రచయిత ప్రభుత్వ టీచర్ హైస్కూల్ టీచర్ చింతకుంట కిరణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ప్రముఖ కళాకారుడు చదువు పైన పకృతి పైన పాట పాడినందుకు గంధం నాగరాజును ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడ్పర్తి ప్రముఖ టీచర్ ముచ్చుమారి సురేష్ , ప్రభుత్వ టీచర్ కృష్ణయ్య , దళిత సంఘాల నేత శంకర్ ప్రముఖులు పాల్గొన్నారు.

## బనకచర్లపనులు చేపట్ట లేదు

- **కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ చౌదరి**

**టి మీడియా,జులై 28,న్యూఢిల్లీ:**



బనకచర్ల ప్రాజెక్ట్ పనులు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్ట లేదని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ... లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక - ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ నేత, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర జల శక్తి మంత్రి రాజ్ భూషణ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు.సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తరలించి.. సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఆ క్రమంలో గోదావరిపై బనకచర్ల ప్రాజెక్ట్‌ను రూ. 81,900 కోట్లతో నిర్మించాలని నిర్ణయించింది.

దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ క్రమంలో అఖిల పక్షం ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని పలువురు మంత్రులు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు భవిష్యత్తులో కలిగే సమస్యలను వివరించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సమర్పించిన దస్త్రాన్ని కేంద్రం జలశక్తి మంత్రిత్వ శాఖ పక్కన పెట్టింది.ఆ తర్వాత.. ఇటీవల న్యూఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలు ఈ సందర్భంగా వీరు చర్చించారు. అనంతరం ఈ అంశంపై నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలంటూ ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల భారీ నీటి పారుదల శాఖ మంత్రులతోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రూ.5 కోట్ల విలువైన గంజాయి సీజ్

- **ముగ్గురు అరెస్ట్, ఇద్దరు పరారీ**

**టి మీడియా, జూలై 28,హైదరాబాద్ బ్యూరో:**



పోలీసులు ఎంతలా అరికట్టాలని చూస్తున్నప్పటికీ నగరంలో డ్రగ్స్, గంజాయి పట్టుబడుతూనే ఉంది. మరోసారి పోలీసుల తనిఖీల్లో రూ.5 కోట్ల విలువైన గంజాయి పట్టుబడింది. హైదరాబాద్‌లోని బాటసింగారంలో భారీగా గంజాయి పట్టుకున్నారు. ఒడిశా, ఏపీ నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా రూ.5 కోట్ల విలువైన గంజాయి సీజ్ చేశారు పోలీసులు. 934 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుంది ఈగల్ టీమ్. వాహనంలో పండ్ల బాక్స్‌ల మధ్యలో గంజాయిని తరలిస్తూ దొరికిపోయారు. ఈ ఘటనలో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు నిందితులు పరారయ్యారు. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు వేటాడుతున్నారు.ఓపక్క డ్రగ్స్, మరోవైపు గంజాయి. కొత్త మత్తు కోసం కొందరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, బడాబాబులు వెంపర్లాడుతుంటే.. ఏదో మార్గాల్లో అవి మహా నగరానికి చేరిపోతున్నాయి. దీంతో ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు ఎప్పటికప్పుడు డ్రగ్స్, గాంజా ఆటకట్టిస్తున్నారు. గంజాయ్, డ్రక్స్‌ను అరికట్టేందుకు డెకాయ్ అపరేషన్ నిర్వహిస్తున్నారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుకున్నా ఆ మూలాలు ఏపీ, ఒడిశా వైపే చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గంజాయి సాగును నిర్మూలించడానికి కఠిన చర్యలు చేపట్టింది. ఈ చర్యలు చాలావరకు ఫలించాయనుకుంటున్న తరుణంలో చాపకింద నీరులా గంజాయి సాగు విస్తరిస్తుండటాన్ని పోలీసులు గుర్తించారు. గంజాయి సాగువుతన్న ప్రాంతాలైన పాడేరు, పెదబయలు, ముంజంగిపుట్టు సహా మరికొన్ని మండలాలపై నిఘా పెంచారుఇతర రాష్ట్రాల నుంచి మన్యం మీదుగా రవాణా జరుగుతుండడంపై అధికారుల దృష్టిపెట్టారు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దుల వెంట 26 చెక్ పోస్టులు నిర్వహిస్తున్నారు. సీసీ టీవీల ద్వారా గంజాయి రవాణాదారులను గుర్తించి చర్యలు చేపడుతున్నారు. గత ఏడాది ఏర్పాటైన ఈగల్ వ్యవస్థ క్రియాశీలంగా పనిచేస్తోంది.

## నిధులు పక్కదారి పట్టించారు

- **కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్**

**టి మీడియా, జూలై 28, హైదరాబాద్ బ్యూరో**



గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో ఇవాళ(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## జలాశయాలకు పెరుగుతున్న వరద

(మొదటి పేజీ తరువాయి...)

పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 202.04 టీఎంసీలుగా కొనసాగుతోంది.

**తుంగభద్ర జలాశయానికి ..**

కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. దీంతో 24 గేట్లు ఎత్తివేశారు. తుంగభద్రలో 96,836 క్యూసెక్కులు చేరుతుండగా, 1,00,720 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. తుంగభద్ర జలాశయ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105 టీఎంసీలు కాగా, గేట్ల సమస్య కారణంగా ఈ ఏడాది 80 టీఎంసీలే నిల్వ చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయం నీటి నిల్వ 75 టీఎంసీలుగా కొనసాగుతోంది. తుంగభద్ర నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.సుంకేసుల జలకళ: కర్నూలు జిల్లా సుంకేసుల బ్యారేజీ జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు సుంకేసుల బ్యారేజీకి భారీగా చేరుకుంటుంది. ఇన్ ఫ్లో 99 వేల క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 95 వేల క్యూసెక్కులుగా ఉంది. 21 గేట్లు ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. కేసీ కెనాల్ తాగునీటి కోసం 1847 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.సముద్రంలోకి 6 లక్షల క్యూసెక్కులు: ధవళేశ్వరం బ్యారేజీ నుంచి అధికారులు నీటిని విడుదల చేయడంతో కోనసీమ నదీపాయల్లో గోదావరి వరద నెమ్మదిగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి ఈ ఉదయం 6 లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడిచిపెట్టారు. ఫలితంగా కోనసీమలో గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ట, వైనతేయ, గోదావరి నదీపాయల్లో వరద ప్రవాహం పెరిగింది. తూర్పు పశ్చిమ మధ్య డెల్టా కాలువలకు ఖరీఫ్ వరి సాగు కోసం 10,050 క్యూసెక్కులను పంపిణీ చేస్తున్నారు. నదీ ప్రవాహం పెరగడంతో విద్యార్థులు, ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు.ఆకట్టుకుంటున్న జలపాతాలు: భారీగా కురుస్తున్న వర్షాలకు జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయతీ రంగినిగుడ గ్రామ సమీపంలోని జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తూ చూపరులను ఆకట్టుకుంటుంది. 80 అడుగుల ఎత్తు నుంచి పడుతున్న జలధార ముచ్చట గొలుపుతోంది. కనువిందు చేసే నీటిధారను స్థానికులు వీడియోలు తీసుకుంటున్నారు.గతకొద్ది రోజులుగా కురిస్తున్న భారీ వర్షాలకు జలపాతాలు పరవళ్లు తొక్కుతున్నాయి. కొత్తపల్లి జలపాతం ప్రవాహం పెరగడంతో ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పర్యాటకులు జలపాతాలన వద్ద తగిన జాగ్రత్తలు వహించి స్నానాలు మానుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## దుకాణదారులకు జరిమానా

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపల్ కమిషనర్ అదేశాల మేరకు వనపర్తి పట్టణములో సోమవారం దుకాణలలో ప్లాస్టిక్ రైడింగ్ చేయగా వివిధ షాపుల యందు ప్లాస్టిక్ కవర్లు లభించినందున అట్టి ప్లాస్టిక్ కవర్లను స్వాదీనం చేసుకుంటూ దుకాణ దారులకు, యజమానులకు 5500/- రూ,లు జరిమాన వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శివ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ , వార్డ్ ఆఫీసర్లు నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.